TELTEL/12233

మన
# ప్రజాప్రతినిధి
దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 27 బుధవారం, నవంబర్ 20 2024, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
7382966665
7382566600



## అభివృద్ధిని అడ్డుకునే
# కుట్రలను సహించం

● కిరాయ మూకలతో చెరేగితే చండాడుతాం ● దుర్బుద్ది పనులను మారుకోకుంటే జైలుకు తరలిస్తాం ● కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి ప్రజల్లోకి రావాలి ● తెలంగాణను అప్పలతో ముంచారు ● తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు ● మహిళల అండతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ● వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం ● వరంగల్‌ను ప్రముఖ నగరంగా తీర్చిదిద్దుతాం ● ఇక్కడ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం ● వరంగల్ వేదికగా విజయోత్సవ సభలో సిఎం రేవంత్

**వరంగల్, నవంబర్ 19:** తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం అని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న సొమ్ముతో కిరాయిమనుషులతో అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్ళీ మొలవ నివ్వనని శపథం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెచ్చిన బెల్ట్ షాపులు ఊరురా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో తాగుబోతుల సంఘానికి ఏకైక అధ్యక్షుడు కేసీఆర్ అని.. ఆయన ఫుల్ బాటిల్‌కు బ్రాండ్ అంబాసిడరని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు కేసీఆర్ జనాన్ని మత్తులో ముంచెత్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం- ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజా పాలన విజయోత్సవ తొలిసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని

వివరాలు 2లో

## భారత్‌లో పర్యటించనున్న పుతిన్
# భారత్‌లో పర్యటించాల్సిందిగా మోడీ ఆహ్వానం




**న్యూఢిల్లీ,నవంబర్19:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్ సందర్శిస్తారని క్రెమ్లిన్ ఈ రోజు తెలిపింది. మాస్కో-న్యూఢిల్లీలు షెడ్యూల్ ఖరారు చేసేందుకు పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పుతిన్ తన పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీని కలవనున్నారు. అక్టోబర్ చివరలో బ్రిక్స్ సదస్సులో ఇరువురు నేతలు కలిశారు. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌ని భారత్‌లో పర్యటించాల్సిందిగా ప్రధాని మోడీ ఆహ్వానం పంపారు. రష్యా-ఉక్రెయిన్ సమస్యని ప్రస్తావిస్తూ.. శాంతియుత పరిష్కారాన్ని భారత్ విశ్వసిస్తుందని మోడీ పుతిన్‌కి తెలియజేశారు. "రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో తాము అన్ని వర్గాలతో టచ్‌లో ఉన్నాము. అన్ని వివాదాలను చర్చలతో పరిష్కరించుకోవాలనేది మా వైఖరి. వివాదానికి శాంతియుత పరిష్కారాలను మేము విశ్వసిస్తున్నాము. శాంతిని నెలకొల్పడానికి భారత్ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది" అని ప్రధాని మోడీ అన్నారు. ఈ ఏడాది ప్రధానిగా మూడోసారి నరేంద్రమోడీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రష్యా, ఉక్రెయిన్‌లో సందర్శించారు. ప్రధాని మోడీ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ శాంతి ప్రణాళికను మాస్కోకి పంపారు. అక్కడ పుతిన్‌తో దోవల్ సమావేశమయ్యారు.

# పెరుగుతున్న చలి తీవ్రత



**హైదరాబాద్,19 :**
రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నది. దీంతో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో రాష్ట్రంలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవడం ఇదే మొదటిసారి. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో 10 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఇక హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో 12.4 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 12.8 డిగ్రీలు, ఇబ్రహీంపట్నం, మంగల్‌పల్లిలో 11.4 డిగ్రీలు, దక్షిణ హైదరాబాద్‌లో 13 నుంచి 15 డిగ్రీలు, కోర్ సిటీలో 17 నుంచి 19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న ఎనిమిది రోజులు వాతావరణం ఇలాగే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## కొడంగల్ పాకిస్తాన్
# సరిహద్దుల్లో ఉందా..?

● లగచర్ల.. చైనా సరిహద్దుల్లోని కల్లోలిత ప్రాంతమా..?
● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్, నవంబర్ 19 :** సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో ఇంతటి నిర్బంధం ఏమిటి..? కొడంగల్ ఏమైనా పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..? లేక లగచర్ల.. చైనా సరిహద్దుల్లో ఉన్న కల్లోలిత ప్రాంతమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. లగచర్లకు వెళ్తున్న మహిళా సంఘాల నేతలపై పోలీసులు దౌర్జన్యం ప్రదర్శించిన సంగతి తెలిసిందే. ప్రజా సంఘాలకు చెందిన మహిళా నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఘటనపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. లగచర్లలో అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండే కాదు.. పట్టపగలు వెళ్లిన మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా..? అని కేటీఆర్ మండిపడ్డారు. నిజనిర్ధారణకు వెళ్లిన వారిని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోంది..? వాస్తవాలను తొక్కిపెట్టాలని ఈ సర్కారు ఎందుకు ప్రయత్నిస్తోంది..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్‌నెట్ సేవలు నిలిపివేశారు. కొడంగల్‌కు వెళ్లే అన్ని దారుల్లో పోలీసుల పహారా ఏర్పాటుచేశారని కేటీఆర్ తెలిపారు. మీరెంత దాచే ప్రయత్నం చేసినా నిజం దాగదు.. ఇప్పటికే లగచర్లలో కాంగ్రెస్ సర్కారు కిరాతకం ఢిల్లీకి చేరింది. దేశ రాజధానిలో మీ అరాచకపర్వంపైనే తీవ్ర చర్చ జరుగుతోంది. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలను అడ్డుకోవడం అంటేనే.. కాంగ్రెస్ సర్కారు తప్పుచేసినట్టు ఒప్పుకున్నట్టే లెక్క అని కేటీఆర్ పేర్కొన్నారు. మహిళా సంఘాలను అడ్డుకున్నందుకు క్షమాపణలు చెప్పాలి. లగచర్లలో నిర్బంధాన్ని ఎత్తివేసి..

వివరాలు 2లో


## ఇందిరకు ఘన నివాళి

● నివాళి అర్పించిన రాహుల్, ఖర్గే



## కాంట్రాక్ట్ ఉద్యోగులకు
# హైకోర్టు షాక్

● రెగ్యులరైజ్ జివో 16 కొట్టివేత
● క్రమబద్దీకరణ రాజ్యాంగ విరుద్దమని వెల్లడి
● రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు ఎక్కిన నిరుద్యోగులు



**హైదరాబాద్, నవంబర్ 19 :** కాంట్రా క్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాకిచ్చింది. వారి రెగ్యులరైజేషన్ చెల్లదని తీర్పునిచ్చింది. రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు షాకిస్తూ...సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవో 16 ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్యం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు తెలిపారు. అయితే దీనిపై హైకోర్టు నుంచి తమకు ఆర్డర్ కాపీ వస్తే స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16ను

వివరాలు 2లో



## ఢిల్లీలో తీవ్ర కాలుష్యంతో
# ఇబ్బందులు

అలాంటి పరిస్థితి రావద్దని ఈవీ పాలసీ తెచ్చాం కాలుష్యంతో పాఠశాలలు బంద్ చేసే పరిస్థితి ఎలక్ట్రిక్ వాహనాలను విస్తృతంగా వాడేలా ఈ పాలసీ రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, 19 :** తెలంగాణలో అలాంటి పరిస్థితి రావద్దని ఈవీ పాలసీ తెచ్చామని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి మేరకు ఢిల్లీలో తీవ్ర కాలుష్యంతో పాఠశాలలు బంద్ చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. హైదరాబాద్, తెలంగాణలో అలాంటి పరిస్థితి రావద్దని ఈవీ పాలసీ తెచ్చామన్నారు. తెలంగాణ ఎలక్ట్రిక్ వాహనాలను విస్తృతంగా ప్రజలు వాడేలా ఈ పాలసీ ఉందన్నారు. ఈవీ వాహనాలపై రోడ్డు టాక్స్ రిజిస్ట్రేషన్ ఫీజు 100 శాతం మినహాయింపు ఇస్తున్నామన్నారు. ఇప్పటికే

వివరాలు 2లో

## ఏం చేశారని సంబరాలు
# చేసుకుంటున్నారు

బిజెపి ఎంపి ఈటెల రాజేందర్



**హైదరాబాద్, 19 :** కాంగ్రెస్ సంబరాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని మల్కాజ్‌గిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. ఏం ఘనత సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మెజార్టీ ప్రజలు చెబుతున్నారంటూ విమర్శించారు. భాజపా రాష్ట్ర

వివరాలు 2లో

# కొడంగల్ పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..?

(మొదటి పేజీ తరువాయి)

పునరుద్ధరించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కారణంగా ఆర్థికంగా చితికిపోయి రైతులు, ఆటోడ్రైవర్లతోపాటు వివిధ వర్గాలకు చెందిన వారు నిత్యం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా కవితాత్మంగా, తీవ్రంగా స్పందించారు. రోజుకో చావుతో తెలంగాణ తెల్లారుతోందని, కాంగ్రెసోడి కుట్రలకు బలైపోతున్నదని మండిపడ్డారు. రాజ్యహింసతో రాష్ట్రం నిత్యం తల్లడిల్లుతోందని, గాయాలతో గోడుగోడునా విలపిస్తోందని విమర్శించారు. రైతు రారాజుగా బ్రతికిన తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు నిత్యకృత్యమాయెనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధికి చిరునామాగా మారిన రాష్ట్రంలో జీవనోపాధి కరువై బడుగులు బలిపీఠం ఎక్కవట్టెనని ఆయన వాపోయారు. ఇది ఎవడు చేసిన పాపమని, ముమ్మాటికీ మార్పు తీసుకొచ్చిన శాపమేనని పేర్కొన్నారు. తన పోస్టుకు ఓ రైతు, ఓ ఆటోడ్రైవర్ ఆత్మహత్యలకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్‌లను జతచేశారు.

### ఇందిరా గాంధీ వేడుకలను ఘనంగా నిర్వహించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 19-11-2024,**మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద భారతదేశ తొలి మహిళ ప్రధానమంత్రి, భారత రత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ 107వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళలు సమర్పించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం జాతీయ సమైక్యత దినోత్సవం గా జరుపుకుంటుందని తెలిపారు. దేశంలోని పేద ప్రజల కోసం కానా, మకాన్ (భోజనము, ఇల్లు) ప్రతి పేదవారికి అందించిన ఘనత ఇందిరాగాంధీకి దక్కుతుందన్నారు. వ్యవసాయ భూములను పేదవారికి పంచిన ఘనత శ్రీమతి ఇందిరాగాంధీకి దక్కిందన్నారు. బ్యాంకులను జాతీయం చేయడం వలన ప్రజలకు మరింత చేరువ చేశారన్నారు. నెహ్రూ గారి నుంచి అందిపుచ్చుకున్న నాయకత్వ పటిమతో ఉక్కు మహిళగా ఇందిరా గాంధీ దేశ ప్రజలకు మేలు చేసిన ఎన్నో విప్లవాత్మక సం స్కరణలు చేపట్టారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమా ర్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్,మొజామిల్,మహేష్ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్సింలు, సోషల్ మీడియా మోహన్ నాయక్, కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్,పిసెర్మన్ సోమ వెంకటేష్, జిల్లా నాయకురాలు కురుమ లక్ష్మి,,దుబ్బాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అంకన్నగారి సాయి కుమార్ గౌడ్, యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, మైనారిటీ నాయకులు మహుమద్ నదీమ్ అలీ, మహేష్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

### సత్తుపల్లి పట్టణంలో మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ నేతలు

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 19.** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ 19-11-24(మంగళవారం )- సత్తుపల్లి పట్టణం - కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ - భారత దేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్బంగా ఎమ్మెల్యే దంపతుల సూచనలు మేరకు సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో మరియు సత్తుపల్లి పట్టణం మున్సిపల్ ఆఫీస్ కు ఎదురుగా గల స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, %చీూఖ×% కాంగ్రెస్ నాయకులు... సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్బంగా ఆ మహనీయురాలికి ఘన నివాళులు అర్పించారు...ఈ కార్యక్రమం లో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్,సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

### జాతీయస్థాయి ఆర్ట్ కాంపిటేషన్ లో వెల్దుర్తి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 19** ఆర్ట్ కాంపిటీషన్ ముంబయి వారు నిర్వహించిన జాతీయ స్థాయి కంపిటేషన్ లో జడ్.పి.హెచ్.ఎస్ వెల్దుర్తి పాఠశాల నుండి 35 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో వివిధ కేటగిరీ లో 8 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్, 5 మంది విద్యార్థులు సిల్వర్ మెడల్స్ 5 మంది విద్యార్థులు బ్రోంజ్ మెడల్స్ గెలుపొంది యెల్దుర్తి పాఠశాల పేరును జాతీయ స్థాయిలో నిల్పారని ,గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య, ఉపాధ్యాయబృందం బహుమతి ప్రధానం చేసి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఇంచార్జి ఉపాధ్యాయురాలు సి. హెచ్. జయసుధ ని పాఠశాల బృందం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వెంకటస్వామి, నర్సింహారెడ్డి, చార్లెస్, అర్చన, నవనీత, అమూల్య, సునీత, శైలజ, వాణిశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.రాష్ట్ర ఆదాయం నెలకు రూ.18500 కోట్లలో రూ.6500 కోట్లు జీతాలు రూపంలో.. మరో రూ.6000 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ రూపంలో పోతున్నాయని తెలిపారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడదాం రావాలని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నువ్వు అసెంబ్లీకి రావు.. ఇద్దరు చిల్లరగాళ్ళను వదిలావని కేటీఆర్, హరీష్ రావుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే జైల్లో పెట్టి ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. 11 నెలల్లోనే ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకు తెలిసొంచ్చిదన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ మీరు ఫామ్ హౌజ్‌లోనే ఉండండి.. ప్రజలు ఏం కోల్పోలే.. మీ ఇంట్లో నలుగురి పదవులు మాత్రం పోయాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. దీంతో 50వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా-రంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని మండిపడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గుజరాత్‌లో సబర్మతి సుందరీకరణను సమర్థించి.. మూసీ సుందరీకరణను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రులు భట్టి విక్రమార్క,కోమటిరెడ్డి,శ్రీధర్ బాబు, పొంగులేటి,జూపల్లి, పొన్నంప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ఎంపి కడియం కావ్య, కడియం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.




# ఏం చేశారని సంబరాలు చేసుకుంటున్నారు

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అబద్దాల పునాదుల మీద రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. హామీల చర్చపై రేవంత్ సవాలును స్వీకరిస్తున్నా. నీ హామీల అమలుపై చర్చకు మోడీ ఎందుకు? ఇక్కడ మేము ఉన్నాం. ఎక్కడ చర్చకు రావాలో రేవంత్ చెప్పాలి. మేము సిద్దంగా ఉన్నాం. నీ ఆరు గ్యారంటీలే కాదు 420 హామీలపై చర్చిద్దామని ఈటల రాజేందర్ అన్నారు. గత ప్రభుత్వం ముచ్చర్లలో ఫార్మాసిటీకోసం 19వేల ఎకరాలు భూ సేకరణ చేసేందుకు ప్రయత్నించింది. ఫార్మాసిటీలను రద్దు చేస్తాని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఫోర్త్ సిటీకోసం 30వేల ఎకరాలు అంటున్నారు. ఫోర్త్ సిటీ కోసం రైతుల పొట్ట కొడుతున్నారు. ఫార్మా సిటీ రద్దు అన్నారు.. కొడంగల్‌లో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు. లగచర్లలో మా మీద దాడి జరగలేదని కలెక్టరే చెబుతున్నారు. అయినా, రైతులను నానా హింసలకు గురి చేస్తున్నారు. ఎనిమిది నెలలుగా నిరసన తెలుపుతున్న వారిని గుర్తించి పోలీసులు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. లగచర్ల రైతులు నక్సలైట్లా వాళ్లేమైనా సంఘ విద్రోహ శక్తులా అంటూ ప్రశ్నలు కురిపించారు. నర్మదా, సబర్మతి నదుల్లాగే మూసీ అభివృద్ధి జరగాలి.. అందుకు స్పష్టమైన ప్రణాళిక ఉండాలి. మూసీ ఇరువైపులా ఇళ్లను కూల్చి భూములను రియల్ ఎస్టేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన సంబరాలపై ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. ముచ్చర్లలో గత ప్రభుత్వం 14 వేల ఎకరాలు భూసేకరణ చేశారు. ఆ భూములు పోగొట్టుకున్న రైతులు కూలీలుగా మారారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో ఫార్మా సిటీ రద్దు చేసి.. రైతులకు తిరిగి భూమి ఇస్తామని చెప్పారు. ఫోర్త్ సిటీ పేరుతో 14 వేల ఎకరాలకు తోడుగా మరో 16 వేలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. రియల్ ఎస్టేట్ పేరుతో రైతుల భూములు లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కొడంగల్ లో రైతులు భూమి ఇవ్వలేమని కాళ్ళు మొక్కినా బెదిరించి సెకరించే ప్రయత్నం చేస్తున్నారు. స్వయంగా కలెక్టర్ నాపై దాడి జరగలేదని చెప్పారు. లగచర్ల చుట్టూ పక్కల గ్రామాలకు మాత్రమే సమస్య కాదు.. ప్రతీ రైతు రేపటి రోజున మాకు సమస్య వస్తుందని భయపడుతున్నారు. రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. రైతులు నక్సలైట్లు కాదు.. వేరే వాళ్ళ భూములు అడగడం లేదు.. రేవంత్ రెడ్డిది మా కొడంగల్ కాకపోయినా గెలిపిస్తే మమల్ని హింసిస్తున్నారని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాం.. కానీ రేవంత్ లా ప్రజలను ఇంతగా ఎవరు హింసించ లేదు. మూసీ పక్కన ఉన్న భూములను లాక్కొని.. కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారు. ఒక వైపు హైడ్రా కూల్చివేతలు.. మరోవైపు లగచర్ల లాంటి ఘటనలు జరుగుతుండగా ఇంకోవైపు ప్రభుత్వం సంబరాలు చేసుకుంటున్నారని ఈటెల విమర్శలు చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇచ్చిన హామీలు నెరుపుతున్నాయా అనేది ముఖ్యమంత్రే చెప్పాలి. ప్రధాని మోదీని విమర్శించే స్థాయి సీఎంకు ఉందా రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. మీ మేనిఫెస్టో ఏమయ్యింది. మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హమీలు ఏమయ్యాయి. ఆర్టీసీ కార్మికులకు పీఆర్‌సీ ఇస్తామన్నారు.. ఇచ్చారా... రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక అత్యధికంగా ఆత్మహత్య లు చేసుకుంటున్నది ఆటో డ్రైవర్లు. బెల్టు షాపులు రద్దు చేస్తామన్నారు ఏమైందన్నారు. రాష్ట్రంలో లిక్కర్ ఏరులై పారుతోంది. రాష్ట్ర ప్రజలకు ఏమిచ్చారని సంబరాలు చేసుకుంటున్నారని ఈటల రాజేందర్ ప్రశ్నించారు. రేవంత్ ! నీ స్థాయి ఎంత మహారాష్ట్ర వెళ్లి ప్రధానిపై ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నావు. ప్రజాక్షేత్రంలో ఒకలా . ! ఢిల్లీ వెళ్లి మోడీని కలిసినప్పుడు మరోలా వ్యవహరిస్తున్నావు. ఏ వర్గాన్ని వదలకుండా అన్ని వర్గాల ప్రజలను రేవంత్ మోసం చేశాడని మండిపడ్డారు. నెలనెలా నాలుగు వేల రూపాయలు ఇస్తానని చెప్పిన నిరుద్యోగ భృతి ఏమైంది ? ఆర్టీసీ కార్మికులకు ఇస్తామని చెప్పిన రెండు పెండింగ్ పీఆర్సీలు ఎందుకు ఇవ్వడం లేదు. కడుపు నొప్పి లేస్తే టాబ్లెట్ దొరకదు.. కానీ కిరాణా కొట్టులో మాత్రం లిక్కర్ దొరుకుతుంది. హామీలు నెరవేర్చకుండా.. ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ మంత్రులే అంటున్నారు. రేవంత్ రెడ్డి భూమి మీదకు వచ్చి మాట్లాడాలి. చట్టాన్ని మరిచిపోయి బాసుల మాట వింటున్న అధికారులు భవిష్యత్తు పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. భూములు లాక్కోవడానికి నీ అయ్య జాగీరు కాదని హెచ్చరించారు.. రేవంత్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. గతంలో సర్పంచ్ లు, ఎంపీటీసీలుగా పనిచేసిన వారు బిల్లుల కోసం పోతే పది శాతం కమిషన్ తీసుకుంటున్నారని దుయ్యబట్టారు.

# ఇందిరకు ఘనంగా నివాళి... నివాళి అర్పించిన రాహుల్, ఖర్గే



**న్యూఢిల్లీ, నవంబర్ 19 :**మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నివాళు లర్పించారు. ఢిల్లీలోని శక్తి స్థల్‌లో ఉన్న ఇందిరా గాంధీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. సందర్భంగా రాహుల్ తన నానమ్మతో ఉన్న అపురూప ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. తన గ్రాండ్‌మా ధైర్యం, ప్రేమ రెండింటికీ ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. ఆమె నుంచి ఎన్నో నేర్చుకున్నట్లు తెలిపారు. ఆమెతో ఉన్న జ్ఞాపకాలే తన బలం అని.. ఎల్లప్పుడూ అవే తనకు మార్గం చూపుతాయంటూ రాహుల్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు.కాంగ్రెస్ నేత, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ.. నివాళులర్పించారు. దేశ్యాప్తంగా దివంగత ప్రధాని ఇందిరకునివాళి అర్పించారు. భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, కమలా నెహ్రూ దంపతులకు 1917, నవంబర్ 19న ఇందిరాగాంధీ జన్మించారు. 1960లో కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షురాలిగా ఎంపికయ్యారు. 1964 నుంచి 1966 వరకు సమాచార, ప్రసారశాఖ మంత్రిగా పని చేశారు. తండ్రి మరణం తర్వాత 1966 జనవరి నుంచి 1977 మార్చి వరకు భారత ప్రధానిగా కొనసాగారు. ఇందిరాగాంధీ దేశానికి మొదటి మహిళా ప్రధాని కావడం విశేషం. 1984 అక్టోబర్ 31న ఇందిరాగాంధీని ఆమె బాడీ గార్డులే కాల్చి చంపారు.


# ఢిల్లీలో తీవ్ర కాలుష్యంతో ఇబ్బందులు

(మొదటి పేజీ తరువాయి)

స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామన్నారు. కాలుష్యాన్ని తగ్గించాలంటే ప్రజలు 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్వచ్ఛందంగా స్క్రాప్ చేపించాలని అన్నారు. హైబ్రిడ్ వాహనాలపై కూడా పన్ను రాయితీపై ఆలోచిస్తున్నామన్నారు. ప్రజలు ఈవీ వాహనాలు కొనండి అన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

(మొదటి పేజీ తరువాయి)



కెసిఆర్ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సగం జీతానికే సేవలు అందిస్తున్నట్లుగుర్తించిన గత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జివో 16 ద్వారా రెగ్యులరైజ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16 తీసుకొచ్చింది. దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యూలరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం అంటూ దాఖలైన పిటిషన్లను ధర్మాసనం మంగళవారం విచారించింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. దాంతో రెగ్యూలరైజ్ అయిన ఉద్యోగులు మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారను న్నారు. ఏళ్ల తరబడి పడుతున్న వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయని చెబుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ ద్వారా నిరుద్యోగులుగా ఉన్న తమకు ఉద్యోగాలు దక్కకుండా పోయాయని నిరుద్యోగులు ఆరోపిస్తూ పిటిషన్ వేశారు.

# ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు- 2024 విజయవంతం చేయండి

**జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ,జిల్లా అదనపు కలెక్టర్స్ రాధిక గుప్త, విజయేందర్ రెడ్డి**




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అవుతున్న సందర్భంగా ప్రజాపాలన-ప్రజా విజయోత్స వాలు-2024 కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో బాగంగా మేడ్చెల్ మల్కాజిగిరి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో "ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు-2024" "ప్రజా కళాయాత్ర" ను జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి లు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు నవంబర్ 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రతి రోజూ 3 గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ప్రచారం గావించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, డిఆర్డిఓ అధికారి సాంబశివరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి వినోద్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది, టిఎస్ఎస్ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాల పై కళాకారులు పాటలు పాడారు.

# సుంకిశాల కేర్చిపల్లి కదిరేనిగూడెం గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మించాలి

**- సిపిఎం డిమాండ్**



**ప్రజా ప్రతినిధి/ వలిగొండ** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామం నుండి కదిరేనిగూడెం వరకు మరియు కేర్చిపల్లి నుండి సుంకిశాల వరకు బీటీ రోడ్డును నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగిస్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డిలు డిమాండ్ చేశారు.మంగళవారం కేర్చిపల్లి గ్రామంలో సిపిఎం మూడవ జిల్లా మహాసభల జయప్రదం కోరుతూ ఇంటింటి సిపిఎం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేర్చిపల్లి నుండి కదిరేనిగూడెం వరకు కేర్చిపల్లి నుండి సుంకిశాల వరకు బీటీ రోడ్లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ రోడ్ల వెంట ప్రయాణం చేసే అనేకమంది ప్రజలు రైతులు వర్షం వచ్చినప్పుడు తీవ్రఇబ్బందులు పడుతున్నారని సిపిఎం ఆధ్వర్యంలో అనేకసార్లు బీటీ రోడ్ల నిర్మాణం కోసం ఆందోళనలు నిర్వహించిన ప్రభుత్వాలు పట్టించుకోలేదని వెంటనే ఇప్పటికైనా ఈ రెండు రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గ్రామంలో ఇల్లు లేని పేదలందరికీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇండ్లను మంజూరు చేయాలని అర్హత కలిగి పెన్షన్ రాని వృద్ధులందరికీ వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని రైతు బీమా ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కలుకూరి ముత్యాలు,శాఖ కార్యదర్శి దయ్యాల మల్లేశం, కందగట్ల సాయిరెడ్డి, కందడి శ్రీనివాసరెడ్డి,లోడే మల్లేశం,దయ్యాల సత్యరాములు, కల్కూరి రామచందర్, చిన్న సత్య రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ -జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి




**ప్రజా ప్రతినిధి/ వలిగొండ** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఐకెపి సెంటర్ పిఎసిఎస్సి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా ఎడిషన్ కలెక్టర్ (రెవిన్యూ) వీరారెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ దాన్యం కొలుగోలును త్వరితగతిన కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఐకెపి సెంటర్లలో పిఎసిఎస్సి సెంటర్ల ఇన్చార్జిలను ఆదేశించారు. అనంతరం వలిగొండ మండలంలోని సంగెం గ్రామంలో గల ధనలక్ష్మి రైస్ మిల్ ని తనిఖీ చేసి ధాన్యం కొనుగోలును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వలిగొండ మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ అధికారులు ధాన్యం కొనుగోలు ఇన్చార్జీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి బంగారు బాటలు వేసిననాయకురాలు



**ప్రజా ప్రతినిధి/ వలిగొండ** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద భారత తొలి మహిళా ప్రధానిగా అమూల్యమైన సేవలందించిన.స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు,సీనియర్ నాయకులు,ఈతాప రాములు,బత్తిని,సహదేవ్,లింగయ్య, సత్యనారాయణ,వెంకటేశం,వెంకన్న,సాయి, మల్లేశం,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వన దుర్గమ్మ సన్నిధిలో కార్తీక మాసం



**మెదక్ జిల్లా మన ప్రజా ప్రతినిధి** తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గమ్మ సన్నిధిలో మంగళవారం...మంగళప్రదం...కార్తీక మాసం సాయంకాలం ప్రదోష కాలంలో అంగారక సంకటహర చతుర్థిని పురస్కరించుకొని సర్వసంకటములను తొలిగించే వినాయకునికి వనదుర్గమ్మ సన్నిధిలో దీపాలంకరణ తో ఆలయ అర్చకులు భక్తులకు కనువిందు కలిగేలా ఆలయ ప్రాంగణం దీపాలతో కళకళలాడింది

## జవహర్ నగర్ లో మహిళా తోలి ప్రధాని ఇందిరా గాంధీ107 జయంతి వేడుకలు

**మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త, అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్**




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ భారతీయ మహిళా శక్తికీ, ధైర్యసాహసాలకు ప్రతీక దొరతనం, జమీందారీ వ్యవస్థను అంతంచేసి గరీబీహటావోతోపేదరికాన్నిఅసమానతల్ని తగ్గించిన మహానేత ఉక్కు మహిళ భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ గారి107 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పూలదండలతో ఘన నివనాలు అర్పించారు.ఈ కార్యక్రమంలో కోటేష్ గౌడ్, కార్పొరేటర్స్, కో ఆప్షన్ సభ్యులు యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్ల వినయ్ కుమార్. భాస్కర్ విజయ్ మహిళా నాయకురాలు సునీత కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...


# 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

**7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.20,000/- జరిమానా**
**జిల్లా ఎస్.పి. డి. ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్ జిల్లా మన ప్రజా ప్రతినిధి జి నర్సింలు నవంబర్ 19**మంగళవారం నాడు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డి. ఉదయ్ కుమార్ రెడ్డి మెదక్ పట్టణం నుండి వచ్చిన ఒక దరఖాస్తు వివరాలను తెలియజేస్తూఒక అమ్మాయి వాళ్ళ అమ్మ చిన్నప్పుడు చనిపోతే మా నాన్న వేరే పెళ్లి చేసుకున్నాడని తను వాళ్ళ అమ్మమ్మ తో కలిసి ఉంటున్నానని మా అమ్మమ్మతో పాటు మామయ్య (అమ్మ వాళ్ళ తమ్ముడు) ఒగ్గు శ్రీనివాస్ కూడా అదే ఇంట్లో ఉంటాడు దాదాపు సంవత్సరం నుండి ఒగ్గు శ్రీనివాస్ శారీరకంగా తాకుతూ మా అమ్మమ్మ ఇంట్లోకి నేను సెలవులో వెళ్ళినప్పుడల్లా అమ్మమ్మ ఇంట్లో లేని సమయంలో మా మామయ్య నన్ను బెదిరించి తనను అసభ్యంగా తాకుతూ ఇబ్బంది పెట్టేవాడు భయపడి అరవబోతే రేప్ చేసి చంపేస్తా అని బెదిరించాడు అప్పుడప్పుడు కొన్ని అశ్లీల వీడియోలు చూపించి నాకు కళ్ళు తాగించి బలవంతంగా తనతో పడుకో పెట్టుకునేవాడు పడుకున్నక ఏమి చేసేవాడు కూడా నాకు తెలియలేదు మా అమ్మమ్మకి కానీ వేరే వాళ్లకు కానీ చెప్తే చంపేస్తా అని బెదిరించేవాడు నేను స్కూల్ నుండి సెలవుల్లో ఇంటికి వెళ్లడానికి కూడా భయపడేదాన్నిమా అమ్మమ్మ వాళ్ళు వచ్చి ఏమైందని అడిగితే భయపడుతూ ఇట్టి విషయాన్ని చెప్పాను కావున మా మామయ్య ఒగ్గు శ్రీనివాస్ పై చట్టరిత్యా చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేయగా అట్టి నేరాన్ని విచారించి మెదక్ పట్టణ పోలీసు వారు కేసు నమోదు చేసి సాక్షాదారాలను కోర్ట్ కి నివేదించడమైనదని అన్నారు. పూర్తి సాక్షాదారాలను పరిశీలించిన గౌరవనీయులైన జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి శ్రీమతి.పి లక్ష్మీ శారద ఈ రోజు ఇట్టి కేసులో నిందితుడైన నేరస్థుడు ఒగ్గు శ్రీనివాస్ కు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.20,000/- జరిమానా విదించినారని అన్నారు.నిందితుని వివరాలు ఒగ్గు శ్రీనివాస్ గంగారాం వయస్సు : 40 సంవత్సరాలు కులం : ముదిరాజ్ : కూల్ మెదక్ పట్టణం పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజ్ కుమార్అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్పెషల్ ట్రైల్ పోక్సో కోర్టు మెదక్, కేసు విచారణ అధికారులు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ దిలీప్ కుమార్ సి.ఐ.మెదక్ టౌన్ ప్రస్తుత ఆఫీసర్ నాగరాజు సి.ఐ.మెదక్ టౌన్ కోర్ట్ లైజనింగ్ మరియు కానిస్టేబుళ్లు. 1).బి.విట్టల్ ఎస్.ఐ కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ,2) జి. హనుమంతు కోర్ట్ కానిస్టేబుల్. 3). పి.రవీందర్ గౌడ్ కానిస్టేబుల్. కేసు యొక్క పూర్తి సాక్షాదారాలను సేకరించి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని ఈ సంధర్భంగా జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు.

## వరసిద్ధి వినాయక ఆలయం వద్ద ఘనంగా పూజలు నిర్వహించిన ప్రజలు..పుత్తూరు...



**19/11/2024.మన ప్రజా ప్రతినిధి.తిరుపతి జిల్లా.**పుత్తూరు మండలం రూరల్ తోరూరు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం నందు ఈరోజు అనగా19/11/2024 మంగళవారం సాయంత్రం విఘ్నేశ్వరునికి. సంకటహర చతుర్థి సందర్భంగా చాలా విశేషం గా అంగరంగ వైభవంగా తొర్రూరు గ్రామ భక్తులచే అభిషేకం కార్యక్రమం చాలా బాగా జరిగింది .అలాగే సంఘటహరచతుర్థి నాడు మనము అభిషేకం చేసిన అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులకు ఉన్న కష్టములన్నీ కూడా తొలగి వినాయకుని అనుగ్రహం పొందగలరు కనుక మీరు ఎక్కడున్నా వినాయకుని సన్నిధిలో ప్రతి మాసం వచ్చు సంకటహర చతుర్థి కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని ప్రజలందరూ కూడా మంచి ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్రం కూడా బాగా పుష్కలంగా అభివృద్ధి చెందాలని పిల్లలందరూ మంచి విద్యావంతులు. కావాలని పూజారిచే వినాయకుని ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలోభారీ ఎత్తున గ్రామ ప్రజలుఅదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజల భక్తులు పాల్గొన్నారు..

# పత్తి, దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వైరా ఏసీపీ





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా** ఎసిపి కార్యాలయం వైరా మధిర రూరల్ మండలంలోని అమరావతి కాటన్ జన్నింగ్ మిల్లు, మంజిత్ కాటన్ జన్నింగ్ మిల్లు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్నిఅదేవిధంగా మధిర మండలం ఇల్లురూ గ్రామంలోని పిపిసి ను వైరా ఏసీపీ రహెమాన్ సందర్శించారు. దాన్యం, పత్తి కొనుగోలు, పత్తి ట్రాన్స్పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. సీసీఐ లో కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

# ఆటలతో మానసిక ఉల్లాసం జిల్లా కలెక్టర్ ఎస్పీ



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యపేట జిల్లా** సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద టెన్నిస్ కోర్ట్ ప్రారంభించిన జిల్లా కలక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్, జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన టెన్నిస్ కోర్టు ప్రారంభానికి జిల్లా కలెక్టర్ తేజస్




నందలాల్ పవార్ ఐఏఎస్ హాజరై జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ ఐపీఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యం బాగుంటుంది, మానసిక ఉల్లాసం కలుగుతుందని కలక్టర్ అన్నారు. ఎస్పి మాట్లాడుతూ నిత్యం విధుల నిర్వహణలో వత్తిడి అధిగమించడానికి సమయం దొరికితే ఆటలపై దృష్టి పెట్టాలని కోరారు, టెన్నిస్ కోర్ట్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు. క్రీడా కోర్ట్ తయారు చేయడంలో బాగా పని చేసిన, సమన్వయం చేసిన పోలీసు సిబ్బందికి కలెక్టర్, ఎస్పి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఎఆర్ అధనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డి.ఎస్.పి రవి, ఏ ఆర్ డి.ఎస్.పి నరసింహ చారి, సీఐ సురేందర్ రెడ్డి, ఆర్ ఐ నారాయణ రాజు, ఆర్ ఎస్ ఐ ఎస్సై, లు ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవలా సంఖ్య పెంచాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్



**మన ప్రజాప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 19-11-2024**, మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ ఆకస్మిక తనిఖీ చేశారు , అనంతరం ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలను, మందుల నిలువలను, స్టాక్ రిజిస్టర్ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు , ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పసవాల సంఖ్య పెంచాలని,నార్మల్ డెలివరీ కి ప్రాముఖ్యత ఇవ్వాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, మండల వైద్యాధికారిని, ఏఎన్ఎం లను సూచించారు

# ఎమ్మెల్యే కేసీఆర్ ను రీకాల్ చేయాలి

**సిపిఐ నాయుడు డిమాండ్**

**నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక )**గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ను రీకాల్ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... శాసనసభకు ఎన్నికైన ఎమ్మెల్యేలకు నెలకు రెండు లక్షల 94 వేల రూపాయలు జీతం ఇస్తారని, అంటే రోజుకు సుమారు పదివేల రూపాయలు ప్రజాధనాన్ని శాసనసభ్యుడికి అలవెన్స్ కింద ఇస్తారని అంతేకాకుండా ఫోన్ బిల్లు, వాహన సౌకర్యం డ్రైవర్ జీతభత్యాలు ఎమ్మెల్యే ఫామ్ హౌస్ అందుకు అయ్యే నిర్వహణ హైదరాబాదులో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఉండే సౌకర్యం మొత్తం కలిసి సుమారు 6 లక్షల రూపాయలు ప్రతి నెల శాసనసభ్యుడికి అందుతాయి అని కెసిఆర్ గారికి గత సంవత్సర కాలంగా సుమారు 70 లక్షల రూపాయల ప్రజా ధనం ఆయనకు అలవెన్స్ రూపంలో అందిందని కానీ ఆయన కేవలం ఒకే ఒక్క రోజు అసెంబ్లీకి హాజరయ్యారని నియోజకవర్గానికి ఒక్కరోజు కూడా వెళ్లలేదని ఏ ఒక్క ఓటరును కలవలేదని ఏనాడు ప్రజా సమస్య మీద మాట్లాడలేదని ఏ ఒక్క సమస్యను తీర్చిన దాఖలాలు లేవని, అందువల్ల కెసిఆర్ కు ఇచ్చిన అలవెన్స్ లను ఆయన నుంచి ప్రభుత్వం తిరిగి రాబట్టాలని, పనిచేయలేని ఎమ్మెల్యేలను రీ కాల్ చేయాలని ఆయన కోరారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అయ్యుండి ఏనాడు అసెంబ్లీకి వెళ్లలేకపోవడం విడ్డూరంగా ఉందని ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయినంత మాత్రాన ఫామ్ హౌస్ లో దాక్కోవడం ఏమిటి అని,,,,, ఫామ్ హౌస్ లో ఆయన ఏం చేస్తుంటారో తెలంగాణ ప్రజలందరికీ తెలుసు అని, సంవత్సర కాలంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మౌనంగా ఉండడం నేరంతో సమానం అని, తన కొడుకు బావమరిది రేవ్ పార్టీ గురించి మాత్రమే రాష్ట్ర డిజిపి కి ఫోన్ చేశారని ఒక ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చేయాల్సిన పని ఇదేనా అని ఆయన ప్రశ్నించారు



ఆయన వెంట మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ %రూ% లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్రరాజు వెంకట్ మైనారిటీ నాయకుడు ఎస్ కే జాని ఎం వెంకటమ్మ పాల్గొన్నారు

# ఇందిరాగాంధీ సేవలను కొనియాడిన పుచ్చకాయల !

### ఘనంగా ఇందిరాగాంధీ జయంతి!



**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 19** వేంసూరు గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేంసూరు కాంగ్రెస్ పార్టీ ఇందిరా కమిటీ చైర్మన్ మహమ్మద్ పైజుద్దీన్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి ప్రధాని ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు.ముందుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు,ప్రజలకు సేవ చేయడానికి ఇందిరాగాంధీ ఎనలేని సేవ చేసిందని ఆమె భారతదేశంలో జన్మించడం ఒక వరమని కొని యాడారు. ఈ కార్యక్రమంలో:- మహమ్మద్ ఇ మాంపాషా,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మ ద్ అక్బర్,మాజీ జెడ్పిటిసి బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు,గడ్డం జగన్మోహన్ రెడ్డి, నరసింహారావు,మాజీ ఎంపిటిసి భూక్యా నాగులు,విజయరామరాజు, భాను,వంట్ల చంటి, బాపూజీ,ఎర్ర సత్యం,గన్నేరు సురేష్, పుల్లారావు,మల్లెల్లి చెన్నారావు,రావిలాల వెంకటనా రాయణ, మహమ్మద్ ఇబ్రహీం,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మహమ్మద్ బుడే, సత్తుపల్లి దయానంద్ యువసేన అధ్యక్షులు మొహమ్మద్ ఫక్రుద్దీన్,బింగి గాంధీ,హైస్కూల్ చైర్మన్ నాగులమీరా, రెడ్డిగూడెం యాకోబు,దండు బుడే,యాకోబు,ఈడా కొండలు,ఇజ్జిగాని వెంకటేశ్వరరావు,లాల్ బుడే,బికారి,ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై పార్లమెంట్ లో గళం విప్పుతా:ఎంపీ రఘురాంరెడ్డి!

### ఏ.ఐ.టి.యు.సి. ఆధ్వర్యంలో వినతి"స్పందించిన ఆర్.ఆర్.ఆర్!



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 19** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో దీర్ఘకాలికంగా వెట్టి చాకిరి చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలపై రానున్న శీతాకాల పార్లమెంటు సమావేశాలలో తనదైన శైలిలో గళం విప్పుతానని ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురా%శీ%రెడ్డి తెలిపారు.ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలానికి చెందిన మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఏ.ఐ.టి.యు.సి. ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఎంపీ ఆర్ ఆర్ ఆర్ ను కలసి తమ సమస్యలపై వినతి పత్రాన్ని ఇవ్వగా ఎంపీ సానుకూలంగా స్పందించారు.ఆ సంఘం రాష్ట్ర నేత నిమ్మటూరి రామకృష్ణ,జిల్లా నేత తెలగారపు రామారావు, రహీం,మున్నీసా,జరీనా,శ్రీలక్ష్మి,దేవ సత్యావతి,సీత,సక్కుబాయి,రాజ్యలక్ష్మి,రమణ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేతో అందరికీ సమన్యాయం

### బీసీ కుల గణనతోనే సాధికారత సాధ్యం బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ సర్పంచ్



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 19-11-2024,** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వేతో అందరికీ సమన్యాయం జరుగుతుందని చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దంపతుల తో పంచాయతీ సెక్రెటరీ రాధిక వివరాలు అడగగా సమగ్ర సర్వేలో పాల్గొని వివరాలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటి సమగ్ర సర్వే లో బాగంగా చేపట్టిన సర్వే ద్వార బీసీ కుల గణనతోనే సాధికారత సాధ్యం అయ్యి బీసీలకు రిజర్వేషన్లు, అమలు, చట్ట సభల్లో సముచిత స్థానం, కల్పించేందుకు సరళీకృతం అవుతుందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా బీసీ లు న్యాయం చేయాలని పోరాటాలు చేసిన ఫలితం లేకుండా పోయింది అని అన్నారు. నేడు సిఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మంచి బీసీ లకు మంచి జరూగుతుంది అని అన్నారు

## స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం వితరణ



**ప్రజా ప్రతినిధి.ఏర్పేడు మండలం.** అన్నదాత సుఖీభవ కార్యక్రమం లో భాగంగా ఏర్పేడు మండలం వికృతిమల గ్రామంలో ఉన్న లక్ష్మీనరసింహా చరటబుల్ ట్రస్ట్ లో కందాడు పంచాయతీ రాచపాలెం గ్రామంలో ఉన్న స్వేచ్ఛ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వాలంటరీ ఏనా కందప్పాగారి ఈశకు రెడ్డి జన్మదిన సందర్భంగా అల్పాహారం వితరణ చేశారు ఈ సందర్భంగా ఈశకు మాట్లాడుతూ 40 మందికి అల్పాహారం చేయడం చాలా సంతోషకరమని చెప్పారు ఈ కార్య స్వేచ్ఛ ఫౌండర్ వంశి యాదవ్ వాలంటరీ ఈశకు అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్న విరుపాక్షిపురం గ్రామస్తులు

మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి,

**ఇసుకాసురులకు అండగా విరుపాక్షిపురం**
**పైసలిస్తే పొమ్మంటారు-**
**పైసలుఇవ్వకుంటే అడ్డగిస్తారు**
**ఓ వర్గానికి కొమ్ము కాస్తారు**
**ఎదిరిస్తే కొమ్మను నరికి అడ్డగిస్తారు**
**స్మశానాన్ని కూడా ఎత్తేస్తున్న ఇసుకసురులు**





తొట్టంబేడు..విరుపాక్షపురం లో ఇసుక ఇసుక ఇసుక నీకా - నాకా "సై "అంటూ ఇసుకాసురులు ఇసుకను దోచేస్తున్నారు. ఇసుక నా ట్రాక్టర్ కు పోస్తావా... నాగన్న... ఆ ట్రాక్టర్ కు పోస్తావా .. నా ట్రాక్టర్ కు పోస్తే ?100 ఎక్కువ ఇస్తా...ఆ ట్రాక్టర్ పోస్తే ?100 తక్కువ అట.. కూలీలను రెచ్చగొడుతూ స్వర్ణముఖి నదిలో గొడవలు సృష్టిస్తున్నారు. ఇసుకాసురులు ఆ గ్రామస్తులను కొంతమంది దగ్గర చేర్చుకొని వారిలో వారికి గొడవలు సృష్టించి యదేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. ఇసుక పోసే దగ్గర మా బండ్ల కంటే మా బండ్లకే పోయాలని గొడవలు సృష్టిస్తూ ఇసుకను ట్రాక్టర్లో పోసుకుంటున్నారు. ఎవరు రౌడీయిజం చేస్తే వారికే అక్కడ ఇసుక దొరుకుతుంది. లేదంటే రోజంతా ఎదురు చూసినా మిగిలిన వారికి ఇసుక దొరకదట ఇదండీ ఆ విరుపాక్షపురం లో ఇసుక పరిస్థితి.

**ఇసుకాసురులకు అండగా విరుపాక్షపురం**

ఆ గ్రామంలో ఓ వర్గం ఇసుకా సురులకు అండగా చేరి గ్రామాన్ని బురదమయంగా చేస్తున్నారని గ్రామ దళితవాడ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా గ్రామానికి చెందిన కొంతమంది ఇసుక ట్రాక్టర్ల యజమానులకు అండగా ఉండి వాళ్ళు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి మా గ్రామాన్ని ఇలా చేస్తున్నారని ఆ గ్రామ మహిళలు వాపోయారు. మా గ్రామంలో ట్రాక్టర్లు వెళ్లకూడదని గ్రామ నడిబొడ్డు నుంచి ఇసుకను తీసుకు వెళ్లకూడదని గ్రామస్తులు అందరం కలిసి కొమ్మను కొట్టి అడ్డగించిన మా గ్రామస్తులే కొంతమంది వాళ్లతో కలిసి కొమ్మును పక్కకు తోసేసి వాళ్ళు ఇచ్చిన డబ్బులకు చేయి చాపి ఇసుక ట్రాక్టర్లు పంపిస్తున్నారని వాపోయారు.

**బురదమయంగా దళితవాడ రోడ్లు**

ఇసుక ట్రాక్టర్లతో మా గ్రామ పురవీధులు బురదమయంగా మారాయి అన్నారు. అడుగు పెట్టడానికి కూడా భయమేస్తుందని వాపోయారు . ఆ రోడ్డున వెళ్లాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నామన్నారు. రోడ్లు రొచ్చు రొచ్చుగా మారి కాళ్లు పెడితే కూడా జారే పరిస్థితి నెలకొన్నది. మా రోడ్లకు మోక్షం ఎప్పుడోనని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

**స్మశానాన్ని కూడా ఎత్తేస్తున్నారు**

మా గ్రామంలో ఎవరైనా చనిపోతే శవాన్ని పూడ్చడానికి స్మశానం కూడా లేకుండా చేస్తున్నారు. దింపుడు కల్లాం నుంచి ఇసుక ఎత్తేస్తున్నారని గ్రామ మహిళలు అడ్డగించిన కూడా లెక్కచేయకుండా ఇసుకను దోచేస్తున్నారని వాపోయారు. కళేబారాలు బయటపడ్డ కూడా వాటిని పక్కకి ఎత్తి మరి ఇసుకను తోడేస్తున్నారు. గొంతు చించుకొని అరుస్తున్న కూడా మాగోడు పట్టించుకునే వారే లేరా అని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాదండోయ్ ఆ గ్రామస్తులు మల విసర్జన చేసేందుకు కూడా స్థలం లేకుండా పోయిందని ఎప్పుడు దళిత వాడకు ఆనుకుని ఈ ఇసుకను ఎత్తేస్తూ ఉండడంతో మల విసర్జనకు కూడా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొన్నదని వారు అన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి గ్రామస్తులకు న్యాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# ఇందిరమ్మ ఆశయాలను కొనసాగించాలి



**మన ప్రజాప్రతినిధి తిరుమలగిరి మండలం** భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ ఆశయాలనుకొనసాగించేందుకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నిరంతరం కృషి చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు మంగళవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జరిగిన ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల తో పాటు దళితుల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి గుర్తింపు పొందారని అన్నారు గతంలో అంటరానితనం ఎంతో ఉన్నప్పటికీ వారిని అంటరానితనం నుండి కాపాడేందుకు ఎస్సీ ఎస్టీ చట్టంతోపాటు వారి అభివృద్ధికి సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు గరీబి హటావో బ్యాంకుల జాతీకరణ లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఇందిరా గాంధీ కే దక్కిందని అన్నారు ప్రపంచ శాంతి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలను గుర్తించాలని ఆయన కోరారు నేడు భారతదేశం సుఖసంతోషాలతో ఉన్నదంటే అది ఇందిరా , రాజీవ్ కుటుంబ పుణ్యమని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మి లాల్, మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ, రాములు,పి ఎ సి ఎస్ చైర్మన్ పాలేపు చంద్ర శేఖర్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్
జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్దన్ మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య ఫతేపురం సుధాకర్, దారావత్ రామోజీ తదితరులు పాల్గొన్నారు

# పోలీసులు తీరుపై ఆవేదన




**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా.** రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసేందుకు వెళుతున్న మహిళను అడ్డుకున్న పోలీసులు పోలీసుల తీరును వ్యతిరేకిస్తూ నిన్న నారావారిపల్లి లో ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ
మన తిరుపతి ప్రెస్ క్లబ్ వేదికగా మహిళా బాధితురాలు యశోద పత్రికా సమావేశం నిర్వహించారు
తిరుపతి రూరల్ మండలం గాంధీ పురం పంచాయతీ పరిధిలోని రాజేశ్వరరావు, సరోజినీ దేవి దంపతుల నుండి కొంత భూమి అద్దెకు తీసుకోవడం జరిగిందని, ఆ స్థలంలో బ్యాంకునుడి రుణం తీసుకొని సుమారు కోటి రూపాయల వ్యయంతో చేనేత వస్త్రాలు తయారుచేసి వ్యాపారం చేసే వాళ్ళమని తెలిపారు. భూ యజమాని సరోజినీ దేవి గత ఎనిమిది నెలల క్రితం నా చేనేత పరిశ్రమను ఖాళీ చేయాలని ఒత్తిడి తేవడం జరిగిందని తెలిపారు. ఉన్నపలంగా ఖాళీ చేయడం కుదరదని కొంత సమయం ఇవ్వాలని యశోద కోరడం జరిగింది. ఆ విషయంపై ఇరువర్గాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం భూ యజమానులు సుమారు వందమంది రౌడీ మూకలతో ఎం ఆర్ పల్లి పోలీస్ స్టేషన్ కి కూతవేటు దూరంలో ఉన్న నా చేనేత పరిశ్రమను ధ్వంసం చేసి సామాగ్రి మొత్తం వాహనాలలో తరలించారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేద్దామని వెళుతున్న మహిళ చేనేత కార్మికురాలు యశోదను పోలీసులు అడ్డుకున్నారని, పోలీసుల తీరుపై వ్యతిరేకిస్తూ ఆత్మహత్యాయత్నం చేశానని మన తిరుపతి ప్రెస్ క్లబ్ వేదికగా ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం చేనేత పరిశ్రమము ధ్వంసం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నాకు జరిగిన అన్యాయంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సాధించి, నా పరిశ్రమను ధ్వంసం చేసిన భూ యజమానుల నుండి నాకు నష్టపరిహారం కట్టించాలని కోరారు. నా ఫిర్యాదు పై నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిన పోలీసులు పై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# మొక్కలు.. ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని








**మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి** శ్రీకాళహస్తి ఉద్యానవనం అందుబాటులో ఉన్న మొక్కలు.. ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని మనవి.ఉద్యానవన శాఖలో అందుబాటులో ఉన్న మొక్కలను సద్వినియోగం చేసుకోండి... ఉద్యానవన శాఖ అధికారి పుష్పలత. శ్రీకాళహస్తి నవంబర్ 19(కురుక్షేత్రం ప్రతినిధి) శ్రీ కాళహస్తి ఉద్యానవన క్షేత్రం నందు మామిడి మొక్కలు ,కొబ్బరి మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఉద్యానవన శాఖ అధికారి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మామిడిలో బెనీశ ,మల్లికా, బెంగుళూరు అందుబాటులో ఉన్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొక్కలు కావలసిన రైతులు చరవాణి నెంబర్లలో 7995086968 ఉద్యాన అధికారి, తో గాని ఎంపీఈవో 9100411321 నెంబర్లలో గాని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యానవన క్షేత్రంలో అందుబాటులో ఉంటామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## ఇందిరా గాంధీ. జయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు.....



**తిరుపతి జిల్లా. ప్రజా ప్రతినిధి.**ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకుని కార్యకర్తలు ముందుకు సాగాలి తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు పిలుపు భారతదేశ మొట్టమొదటి తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని పార్టీ పునర్ వైభవానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు పిలుపునిచ్చారు. మంగళవారం ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని తిరుపతిలోని పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆమె చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ తొలి మహిళ ప్రధానిగా భారతదేశాన్ని ఎంతో ధైర్య సాహసాలతో ముందుకు నడిపించారని అన్నారు. తన తండ్రి జవహర్లాల్ నెహ్రూ ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ప్రగతి పైపు నడపడంలో ఆమె చూపిన ధైర్య సాహసాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ప్రస్తుతం భారతదేశ ఎదుర్కొంటున్న పరిస్థితుల నుంచి కాపాడటానికి జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. పిసిసి ఉపాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి జవహర్లాల్ నెహ్రూ దేశ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కార్యదర్శిగా ఉన్నా ఇందిరాగాంధీ ఎలాంటి జీతం తీసుకోకుండా పనిచేశారని తెలిపారు. దేశ స్వాతంత్రోద్యమంలో తన తండ్రిని బ్రిటిష్ వారు అరెస్టు చేసి జైల్లో పెట్టినప్పుడు వానర సేన పేరుతో పిల్లలను ఏకం చేసి తనదైన శైలిలో ఉద్యమాన్ని నడిపించిందని అన్నారు. నేడు ఉన్న క్లిష్ట పరిస్థితుల్లో బిజెపిని గద్దె దించడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.
నెల్లూరు జిల్లా ఇన్చార్జ్ మాంగాటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధానిగా ఇందిరాగాంధీ అనేక కీలక నిర్ణయాలు తీసుకొని ప్రపంచ దృష్టిని ఆకర్షించి ఉక్కు మహిళగా పేరు గడిచారని కొనియాడారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్ మాట్లాడుతూ దేశ భక్తితో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక పథకాలను తీసుకువచ్చి అమలు చేసింది ఇందిరా గాంధీ అన్నారు. భారతదేశానికి ఇందిరా గాంధీ తర్వాత మరొక మహిళ ప్రధాని కాలేదని తెలిపారు. బీసీ సెల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సింధుజ మాట్లాడుతూ నేటితరం యువతీ యువకులు ఇందిరాగాంధీ జీవితాన్ని అధ్యయనం చేస్తే వారిలో పోరాట స్ఫూర్తి పెరుగుతుందన్నారు. ఏ సమస్య అయినా ఎదుర్కోగల ఆత్మస్థైర్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు స్వరూప్ నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి లోకేష్, తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి తలారి గోపి, ఎం ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్, ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ బోయన నరేంద్ర, పిసిసి బీసీ సెల్ మాజీ కార్యదర్శి బయట గోపి, నాయకులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి లో యస్.ఐ.ఆర్.జి.వై.ఎఫ్ ఆధ్వర్యంలో స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ నవంబర్ 19**ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో భారత దేశం మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి జయంతిని నవంబర్ 19 ని పురస్కరించుకుని ఇందిరాగాంధీ పుట్టినరోజు వేడుకలను సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ కార్యాలయంలో భారతదేశ మాజీ ప్రధాని ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ,పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నేతలు చీళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా పనిచేసిన ఏకైక మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ అని సాగునీటి రంగంలో అనేక చిన్నతరహా మధ్యతరహా భారీ నీటిపారుదల ప్రాజెక్టులు చేపట్టి వ్యవసాయ రంగ పురోభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని దేశంలో పరిశ్రమల స్థాపనకు ఎంతో కృషి చేసి ఎంతో మంది కి ఉపాధి అవకాశాలు కల్పించారు అని, 20 సూత్రాల కార్యక్రమం ,బ్యాంకుల జాతీయకరణ ,రైల్వే ,విమానయాన రంగం ,రోడ్లు , భవనాలు తదితర రంగాలలో కనీవినీ ఎరుగని అభివృద్ధిని సాధించి భారతదేశం యొక్క దశ దిశను మార్చినటువంటి ఏకైక మహిళా ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇంది రాగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకులు పసల ఏడుకొండలు పాల్గొన్నారు...